




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
ఫిబ్రవరి 21, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# ట్రంప్ టారిఫ్‌లు చట్టవిరుద్ధం



- ట్రంప్ విధించిన గ్లోబల్ టారిఫ్‌లలో చాలా వరకు చట్టవిరుద్ధమని సుప్రీం కోర్టు తీర్పు
- అధ్యక్షుడు తన అధికారాన్ని దుర్వినియోగం చేశారని 6-3 మెజారిటీతో స్పష్టం
- స్టీల్, అల్యూమినియం వంటి ప్రత్యేక టారిఫ్‌లకు ఈ తీర్పు వర్తించదు
- తీర్పుతో అమెరికా స్టాక్ మార్కెట్లు లాభాల్లోకి, ట్రేడ్ అనిశ్చితికి తెర
- ట్రంప్ రెండోసారి అధికారంలోకి వస్తే అనుసరించే ఆర్థిక విధానానికి ఇది పెద్ద దెబ్బ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆర్థిక విధానాలకు సుప్రీంకోర్టులో భారీ ఎదురుదెబ్బ తగిలింది. భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా పలు వాణిజ్య భాగస్వామ్య దేశాలపై ట్రంప్ విధించిన విస్తృత టారిఫ్‌లను (దిగుమతి సుంకాలు) అమెరికా సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం కొట్టివేసింది. 1977 నాటి అత్యవసర చట్టాన్ని అడ్డం పెట్టుకుని ఏకపక్షంగా టారిఫ్‌లు విధించే అధికారం అధ్యక్షుడికి లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు 6-3 మెజారిటీతో సంచలన తీర్పు

మిగతా 2లో



## ఢిల్లీ ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ నిరసన

- అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన
- ఇది సిగ్గులేని చర్యని బీజేపీ విమర్శ, రాజ్యాంగ హక్కని కాంగ్రెస్ సమర్థన
- రైతు ప్రయోజనాలపై రాజీపడలేదని స్పష్టం చేసిన కేంద్ర ప్రభుత్వం
- అంతర్జాతీయ ప్రముఖులు పాల్గొన్న సదస్సులో ఘటనపై రాజకీయ దుమారం

# సీఈఓలతో మోదీ భేటీ

### పలువురు దేశాధినేతలతో కూడా



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం పలు టెక్నాలజీ, ఏఐ కంపెనీల సీఈఓలతో భేటీ అయ్యారు. 16 ఏఐ, డీప్‌టెక్ స్టార్టప్‌ల వ్యవస్థాపకులతో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. కృత్రిమ మేధ సామర్థ్యాన్ని వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, ఉన్నత విద్య తదితర రంగాల్లో మరింత సమర్థంగా వినియోగించుకునే మార్గాలపై వారితో చర్చించారు. వీటితో పాటు పలు అంశాలపై తమ వ్యూహాలు తదితరాలను సీఈఓలు ప్రధానితో పంచు కున్నారు. వారంతా ఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో పాల్గొనే ందుకు భారత్ వచ్చారు. అనంతరం శ్రీలంక అధ్యక్షుడు అనూర కుమార దిస్స నాయకె, స్లొవేకియా అధ్యక్షుడు పీటర్ పెల్లెగ్రిని, మారిషస్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాం, లీచెన్‌స్టైన్ రాకుమారుడు అలోయిస్‌తో మోదీ విడిగా సమావేశమయ్యారు. ఆయా దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలపై వారితో లోతుగా చర్చించారు. దిస్సనాయకెతో భేటీ అద్భు తంగా సాగిందని ప్రధాని పేర్కొన్నారు. ఇంధనం, మౌలిక సదుపాయాలు, ఆరోగ్యం, కీలక నైపుణ్యాలు, సంస్కృతి, బ్లూ ఎకానమీ, కనెక్టివిటీ వంటి పలు అంశాలపై లోతుగా చర్చించినట్టు తెలిపారు. ఇతర దేశాధినేతలతో భేటీలో కూడా పలు కీలకాంశాలు ప్రస్తావనకు వచ్చినట్టు వెల్లడించారు. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్‌తో కూడా మోదీ సమావేశమయ్యారు. ఏఐ ప్రస్థానం, దాని ఫలాలు అన్ని దేశాలకు సముచితంగా అందడంలో ఐరాస పాత్ర తదితరాలపై ఆయనతో లోతుగా చర్చించారు. ఏఐ సాంకేతికతను ప్రపంచ ప్రగతి కోసం మరింత సమర్థంగా వినియోగించే విషయంలో భారత్ అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తుందని గుటెరస్‌కు హామీ ఇచ్చారు.

# ఏఐ' ప్రత్యేక వార్ రూమ్ అవసరం..

- హైదరాబాద్ అనువైన ప్రదేశం: ఏఐ సదస్సులో రేవంత్ రెడ్డి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలన్న ముఖ్యమంత్రి
- ఏఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలని ఆకాంక్ష
- జీఎస్టీ కౌన్సిల్‌లా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలన్న రేవంత్ రెడ్డి

మన దేశంలో కృత్రిమ మేధ (ఏఐ) అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ప్రత్యేక వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఏఐ పరిణామాలను పర్యవేక్షించడానికి, ఇతర అవసరాల కోసం వార్ రూమ్ అవసరమని, ఇలాంటి వార్ రూమ్ కోసం హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశమని ఆయన అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న ఏఐ సదస్సు-2026 సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మనిషి కంటే కృత్రిమ మేధ (ఏఐ) ఎక్కువ తెలివితేటలు కలిగి ఉందని అన్నారు. ఏఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. హైదరాబాద్‌లో ఏఐ వర్సిటీని ఇప్పటికే అన్ని వసతులతో ఏర్పాటు చేశామని వెల్లడించారు. హైదరాబాద్ వంటి నగరంలో ప్రతి ఆరు నెలలకోసారి ఏఐకి సంబంధించిన సదస్సులు జరగాలని అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ తరహా 'ఏఐ' కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.



మిగతా 2లో

# హైదరాబాద్‌లోని చట్నీస్ హోటల్‌లో భారీ పేలుడు


### అధిక వేడి కారణంగా స్టీమర్ పేలినట్లు ప్రాథమికంగా నిర్ధారించిన పోలీసులు

### బయటకు పరుగుతీసిన సిబ్బంది, కస్టమర్లు

### ప్రమాదంలో ముగ్గురికి గాయాలు, ఆసుపత్రికి తరలింపు



హైదరాబాద్ నగరంలోని ఓ హోటల్లో భారీ పేలుడు సంభవించింది. అధిక వేడి కారణంగా ఇడ్లీ స్టీమర్ పేలిపోయినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఎల్బీనగర్‌లోని ఆర్కేపురం చట్నీస్ హోటల్‌లో మధ్యాహ్నం పేలుడు జరిగింది. ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలుడు చోటు చేసుకోవడంతో హోటల్ సిబ్బంది, కస్టమర్లు బయటకు పరుగు తీశారు. ఈ ఘటనలో ముగ్గురు సిబ్బందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు, హైడ్రా సిబ్బంది, బాంబు స్క్వాడ్ బృందాలు కిచెన్‌ను పరిశీలించాయి.



### రెండు రోజుల వ్యవధిలోనే

## నాంపల్లి కోర్టుకు మరోసారి బాంబు బెదిరింపులు

- ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు
- బాంబు పేలబోతోందని బెదిరించిన దుండగులు
- బాంబు, డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించిన పోలీసులు


వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

వార్త మిర్రర్ తెలుగు డిజిటల్ దినపత్రికలో పని చేయడానికి ఆసక్తి ఉన్న విలేకరులకు ఇదే మా ఆహ్వానం... ప్రజా సమస్యలను వార్తలుగా మలిచే ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికి వార్త మిర్రర్ మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల వారిగా విలేకరులుగా పని చేయడానికి అవకాశాన్ని కల్పిస్తుంది. వార్త మిర్రర్ డిజిటల్ దిన పత్రిక కల్పించే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విలేకరులుగా మీ ప్రాంత ప్రజా సమస్యలపై ప్రభుత్వ అధికారులను, ప్రజా ప్రతినిధులను ప్రశ్నించండి... ప్రజా సమస్యల పరిష్కారానికై బాధ్యతా గలిగిన జర్నలిస్టులుగా కృషి చేయండి

::: వివరాల కోసం సంప్రదించండి

గణేష్ సాగర్ నెట్వర్క్ ఇంచార్జ్ 9908710655

# ఏఐ' ప్రత్యేక వార్ రూమ్ అవసరం..

ఏఐ దుర్వినియోగం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. హైదరాబాద్‌కు వచ్చి పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి టెక్ సంస్థలను కోరారు. ఏఐ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఏఐలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలని అన్నారు. కృత్రిమ మేధను ఉపయోగించుకుంటే వ్యవసాయం సహా అన్ని రంగాలకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఏఐ మానవ జీవితాల్లో పెను మార్పులు తీసుకువస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. మనిషికి ఎన్నో పరిమితులు ఉండవచ్చని, అదే మనిషి సృష్టించిన ఏఐ ఫలితాలను మనం చూస్తూనే ఉన్నామని అన్నారు. గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చిందని, ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్లవం, ఏఐ శకం వచ్చిందని పేర్కొన్నారు. ప్రముఖ అంతర్జాతీయ కంపెనీలకు భారతీయులే సీఈవోలుగా ఉన్నారని గుర్తు చేశారు.

## ఢిల్లీ ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ నిరసన

ఢిల్లీలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చేపట్టిన నిరసన తీవ్ర రాజకీయ దుమారం రేపింది. అమెరికాతో కేంద్ర ప్రభుత్వం కుదుర్చుకుంటున్నట్లుగా వార్తలు వస్తున్న వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ పలువురు యూత్ కాంగ్రెస్ నేతలు షర్ట్‌లు విప్పి ప్రదర్శన చేశారు. ఈ ఘటనతో కాంగ్రెస్, బీజేపీ మధ్య తీవ్రస్థాయిలో మాటల యుద్ధం మొదలైంది. ఈ నిరసనను కాంగ్రెస్ పార్టీ గట్టిగా సమర్థించుకుంది. "దేశంలోని యువత, రైతులు, వ్యాపారుల ఆగ్రహాన్ని యూత్ కాంగ్రెస్ సహచరులు తమ నిరసన రూపంలో వ్యక్తం చేశారు" అని 'ఎక్స్' సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. "అమెరికాతో వాణిజ్య ఒప్పందం చేసుకోవడం ద్వారా నరేంద్ర మోదీ మన యువత, రైతులు, వ్యాపారుల ప్రయోజనాలపై దాడి చేశారు. దేశాన్ని అమెరికాకు తాకట్టు పెట్టారు" అని తీవ్ర ఆరోపణలు చేసింది. నిరసన తెలిపే హక్కు రాజ్యాంగం కల్పించిందని, ప్రజల గొంతుకను వినిపిస్తామని పేర్కొంది. కాంగ్రెస్ నిరసనపై బీజేపీ తీవ్రంగా మండిపడింది. అంతర్జాతీయ సదస్సుకు అంతరాయం కలిగించినందుకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. బీజేపీ ఎంపీ సంబిత్ పాత్రా ఈ నిరసనను "చొక్కాలు లేని, బుర్ర లేని, సిగ్గులేని చర్య"గా అభివర్ణించారు. ఇది దేశానికి అవమానకరమని, భారత్ అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నమని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ విమర్శించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్, సుందర్ పిచాయ్ వంటి అంతర్జాతీయ ప్రముఖులు హాజరైన సదస్సులో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. ఈ వివాదంపై కేంద్ర ప్రభుత్వం స్పందిస్తూ, రైతు ప్రయోజనాలకే తమ తొలి ప్రాధాన్యత అని, ఈ విషయంలో ఎలాంటి రాజీ లేదని స్పష్టం చేసింది. ఒప్పందం పూర్తి వివరాలు వచ్చే నెలలో వెల్లడవుతాయని తెలిపింది. ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకున్న యూత్ కాంగ్రెస్ నాయకులు క్యూఆర్ కోడ్‌లతో భారత్ మండపంలోకి ప్రవేశించి ఈ నిరసన చేపట్టారు.

## కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డికి స్వల్ప అస్వస్థత

కాగా, ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల అంశంలో జీవన్ రెడ్డి పార్టీ రాష్ట్ర నాయకులపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. జగిత్యాలలో గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన సంజయ్ కుమార్ కాంగ్రెస్‌తో కలిసి ఉండటాన్ని జీవన్ రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారు. ఇటీవల జగిత్యాల మున్సిపాలిటీలో ఎప్పటి నుంచో పార్టీలో ఉన్న తన వర్గానికి 20 టిక్కెట్లు ఇచ్చి, సంజయ్ కుమార్ వర్గానికి 30 టిక్కెట్లు ఇచ్చారని ఆరోపించారు. ఫలితాలు వెలువడిన తర్వాత సంజయ్ కుమార్ వర్గానికి ఛైర్మన్ పదవిని ఇవ్వడం పట్ల ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.

# సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో కీలక పరిణామం..

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో మరోసారి కీలక పరిణామం చోటు చేసుకుంది. చిక్కడపల్లి పోలీసులు ఫైల్ చేసిన ఛార్జ్‌షీట్‌ను నాంపల్లి కోర్టు వెనక్కి పంపించింది. దీనిని వెనక్కి పంపించడం ఇది మూడోసారి కావడం గమనార్హం. ఈ కేసులో అల్లు అర్జున్ సహా 23 మందిపై పోలీసులు ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. అయితే ఛార్జ్‌షీట్‌లో నాంపల్లి కోర్టు సాంకేతిక లోపాలను గుర్తించింది. ఎవిడెన్స్ మెటీరియల్ సమగ్రంగా లేదని, సాక్ష్యాలకు సంబంధించిన హార్డ్ డిస్క్‌లు, పెన్ డ్రైవ్‌లు, సీడీలను జతచేయకపోవడంతో కోర్టు ఛార్జ్‌షీట్‌ను వెనక్కి పంపించింది. ఎలాంటి లోపాలు లేకుండా ఫార్మాట్ ప్రకారం, ఛార్జ్‌షీట్‌లో పొందుపరిచిన అన్నింటికి ఆధారాలతో మరోసారి ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని చిక్కడపల్లి పోలీసులను నాంపల్లి కోర్టు ఆదేశించింది. గతంలో రెండుసార్లు కూడా ఛార్జ్‌షీట్‌లో సాంకేతిక కారణాలు చూపిస్తూ కోర్టు వెనక్కి పంపించింది.




## రెండు రోజుల వ్యవధిలోనే నాంపల్లి కోర్టుకు మరోసారి బాంబు బెదిరింపులు

**ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు**

**బాంబు పేలబోతోందని బెదిరించిన దుండగులు**

**బాంబు, డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించిన పోలీసులు**

హైదరాబాద్ నాంపల్లిలోని సీబీఐ కోర్టుకు మరోసారి బాంబు బెదిరింపులు వచ్చాయి. దుండగులు ఈమెయిల్ ద్వారా కోర్టు సిబ్బందికి ఈరోజు బెదిరింపులు పంపారు. కోర్టు ప్రాంగణంలో బాంబు అమర్చామని, దానికి టైం కూడా సెట్ చేశామని, బాంబు పేలబోతోందని ఈమెయిల్ ద్వారా బెదిరించారు. వెంటనే కోర్టు సిబ్బంది పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా నిమిషాల వ్యవధిలోనే వారు కోర్టు వద్దకు చేరుకున్నారు. అప్పటికే అక్కడున్న న్యాయవాదులు, కక్షిదారులను బయటకు పంపించారు. బాంబు, డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించారు. ఈనెల 18వ తేదీ కూడా నాంపల్లి కోర్టుకు బంబు బెదిరింపులు వచ్చాయి. అదే రోజున కరీంనగర్, అనంతపురం, రాజమండ్రి కోర్టులకు కూడా బెదిరింపులు రావడం గమనార్హం. అయితే, ఆయా కోర్టుల్లో నిర్వహించిన తనిఖీల్లో బాంబుల ఆచూకీ లభించలేదు. ఇవన్నీ నకిలీ బెదిరింపులుగా పోలీసులు నిర్ధారించారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న- సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి -లింగస్వామి

### గృహప్రవేశానికి హాజరైన స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని 8వ వార్డు ఆముదాల బజార్ లో పోచంపల్లి పద్మ-దేవరాజ్ ఇందిరమ్మ ఇల్లు ఈరోజు సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి -లింగస్వామి చేతుల మీదుగా నూతన గృహప్రవేశం చేశారు, అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ మా సొంత ఇంటి కల కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే నెరవేరిందని తెలంగాణ ప్రభుత్వనికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి మాట్లాడుతూ అర్హులైనటువంటి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ గారి లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలోగ్రామ ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, స్ఫూర్తి కళాశాలల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్,మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండి రహీమ్ షరీఫ్, మాజీ వార్డ్ సభ్యులు ఎండి ముస్తఫా ఖాన్,వార్త మిర్రర్ పత్రిక జిల్లా స్టాపర్ గోల్లూరి గణేష్ సాగర్, కేశెట్టి దశరథ, గ్రామ వార్డ్ నెంబర్లు సూరపల్లి వెంకటేష్ నేత,సభావాత్ రఘునాయక్, కట్ల వనజ భాస్కరాచారి, చిలివేరు రమాదేవి శంకర్,బాల్గురి శివ సాగర్, గునిగంటి రాజు గౌడ్, ఎండి హర్షద్, శిఖిలమెట్ల సాయి,ఎండి సాదక్ ఖురేషి, బంధుమిత్రులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## 15 ఏళ్ల సమయమిచ్చినా మీరేం చేయలేరు.. నాకు 5 నిమిషాలు ఇచ్చే దమ్ముందా?: రాజాసింగ్

**మీ పూర్వీకులే హిందువులను ఏం చేయలేకపోయారన్న రాజాసింగ్**

**ఎక్కడకు రమ్మంటే అక్కడకు వస్తానని సవాల్**

**ఒవైసీ సోదరులపై రాజాసింగ్ ఆగ్రహం**

మజ్లిస్ పార్టీ, ఒవైసీ సోదరులపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మీరు 15 నిమిషాలు అడిగారు, కానీ నాకు ఐదు నిమిషాల సమయం ఇచ్చే దమ్ముందా అని ప్రశ్నించారు. ఓ కార్యక్రమంలో పాల్గొన్న రాజాసింగ్ మాట్లాడుతూ, తమకు 15 నిమిషాల సమయం ఇస్తే హిందువులు లేకుండా చేస్తానని అన్నారని మండిపడ్డారు. 15 నిమిషాలు కాదు 15 గంటలు, 15 రోజులు, 15 నెలలు అవసరమైతే 15 సంవత్సరాలు ఇచ్చినా మీరేం చేయలేరని అన్నారు. మీ పూర్వీకులే హిందువులను ఏం చేయలేకపోయారు మీరేం చేస్తారని మండిపడ్డారు. కానీ తమకు ఐదు నిమిషాల సమయం ఇవ్వాలని అన్నారు. తాను ఎక్కడకు రావాలో చెప్పాలని అన్నారు. నీ ప్రాంతానికి రావాలా, నీ ఇంటికి రావాలా, ఎక్కడకు రమ్మంటే అక్కడకు వస్తానని అన్నారు. తనకు కత్తి, తుపాకీ ఏదీ వద్దని వ్యాఖ్యానించారు.

### సుల్తాన్‌పూర్ కోర్టుకు హాజరైన రాహుల్ గాంధీ

లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పరువు నష్టం కేసులో ఉత్తరప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్ కోర్టుకు హాజరయ్యారు. గతంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాపై చేసిన వ్యాఖ్యలకు గాను పరువు నష్టం దావా వేశారు. తన స్టేట్‌మెంట్‌ను కోర్టులో నమోదు చేయడం కోసం ఆయన హాజరయ్యారు. రాహుల్ గాంధీ ఢిల్లీ నుంచి ఉదయం వచ్చి నేరుగా విచారణ కోసం సుల్తాన్‌పూర్ వెళ్లారు. పరువు నష్టం కేసులో కోర్టు విచారణ కోసం రాహుల్ గాంధీ సుల్తానాబాద్ వచ్చారని ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజయ్ రాయ్ వెల్లడించారు. విచారణ కోసం వచ్చిన రాహుల్ గాంధీ, కోర్టు పని పూర్తి కాగానే ఢిల్లీకి తిరిగి వెళతారని తెలిపారు. కాగా, రాహుల్ గాంధీ కోర్టుకు వస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు సుల్తాన్‌పూర్‌లో 'సత్యమేవ జయతే' అంటూ రాసిన పోస్టర్లను ఏర్పాటు చేశారు. 2018 కర్ణాటక ఎన్నికల సమయంలో అమిత్ షాపై రాహుల్ గాంధీ అవమానకరమైన వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ బీజేపీ నాయకుడు విజయ్ మిశ్రా పరువు నష్టం దావా వేశారు. 2024 జులై 26న కూడా రాహుల్ గాంధీ తన వాంగ్మూలాన్ని కోర్టులో నమోదు చేశారు. తనపై రాజకీయ కుట్రలో భాగంగా పరువు నష్టం దావా వేశారని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలో ఆధారాలను సమర్పించాలని ఫిర్యాదుదారు విజయ్ మిశ్రాను కోర్టు నాడు ఆదేశించింది.

## ఆరు ఈ-కామర్స్ సంస్థలకు కేంద్రం నోటీసులు

**డ్రోన్ జామర్లు, జీపీఎస్ జామర్ల అమ్మకంపై కేంద్రం సీరియస్**

**నోటీసులు అందుకున్న వాటిలో ఇండియామార్ట్, ఎక్స్‌బూమ్ వంటి సంస్థలు**

**కొనుగోలుదారుల వివరాలతో సహా పూర్తి సమాచారం ఇవ్వాలని ఆదేశం**

**ఈ పరికరాల అమ్మకం చట్టవిరుద్ధమని స్పష్టం చేసిన ప్రభుత్వం**



దేశంలో నిబంధనలకు విరుద్ధంగా డ్రోన్ జామర్లు, ఇతర వైర్‌లెస్ పరికరాలను ఆన్‌లైన్‌లో విక్రయిస్తున్న ఆరు ఈ-కామర్స్ సంస్థలకు కేంద్ర వినియోగదారుల పరిరక్షణ ప్రాధికార సంస్థ (సీసీపీఏ) నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రభుత్వ అనుమతి లేకుండా డ్రోన్ జామర్లు, జీపీఎస్ జామర్లు, యాంటీ-డ్రోన్ సిస్టమ్స్ వంటి నిషేధిత పరికరాలను విక్రయించడంపై సీసీపీఏ తీవ్రంగా స్పందించింది. నోటీసులు అందుకున్న సంస్థలలో ఎవర్‌సే, ఇండియామార్ట్, ఎక్స్‌బూమ్, జావియట్ ఏరోస్పేస్, ఎయిర్‌వన్ రోబోటిక్స్, మావెరిక్ డ్రోన్స్ & టెక్నాలజీస్ ఉన్నాయి. ఈ సంస్థలు వినియోగదారుల పరిరక్షణ చట్టం-2019తో పాటు, టెలికాం, వాణిజ్య నియంత్రణ చట్టాలను ఉల్లంఘించినట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్-1885, వైర్‌లెస్ టెలిగ్రఫీ యాక్ట్-1933 ప్రకారం డ్రోన్ జామర్లు, సిగ్నల్ జామింగ్ పరికరాల అమ్మకాలపై కఠినమైన నియంత్రణలు ఉన్నాయి. టెలికాం విభాగం, వైర్‌లెస్ ప్లానింగ్ అండ్ కోఆర్డినేషన్ నుంచి తప్పనిసరిగా లైసెన్సులు పొందాల్సి ఉంటుంది. కేవలం ప్రభుత్వ ఏజెన్సీలు, శాంతిభద్రతల పరిరక్షణ సంస్థలకు మాత్రమే వీటిని కొనుగోలు చేసే అధికారం ఉంటుంది. ఈ నేపథ్యంలో, గత రెండేళ్లలో ఎన్ని యూనిట్లు విక్రయించారు, వాటిని ఎక్కడ నుంచి సేకరించారు, దిగుమతి లైసెన్సులు, కొనుగోలుదారుల పూర్తి వివరాలు సమర్పించాలని సీసీపీఏ ఆ సంస్థలను ఆదేశించింది. ఈ-కామర్స్ నిబంధనల ప్రకారం, తమ ప్లాట్‌ఫామ్‌లపై చట్టవిరుద్ధమైన వస్తువుల అమ్మకాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆయా సంస్థలదేనని, దీన్ని ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని కేంద్రం స్పష్టం చేసింది.

# నాలెడ్జ్, క్రియేటర్ ఎకానమీగా ఏపీ..

ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్, క్రియేటర్ ఎకానమీకి కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కీలక చర్చలు జరిపారు. టెక్ నైపుణ్యాలున్న యువశక్తే రాష్ట్రానికి అతిపెద్ద వనరని, వారిని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం టెక్నాలజీ వంటి భవిష్యత్ రంగాల్లో ప్రపంచస్థాయి నిపుణులుగా తీర్చిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న 'ఇండియా ఏఐ-ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో భాగంగా పలు అంతర్జాతీయ టెక్ దిగ్గజ కంపెనీల అధినేతలతో ఆయన వేర్వేరుగా సమావేశమై రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే దిశగా చర్చలు జరిపారు. ఏపీ పెవిలియన్‌లో అడోబ్ సీఈఓ శంతను నారాయణ్, ఆటోడెస్క్ ఏఐ హెడ్ మైక్ హాలే, ఆరామ్‌కో ఇండియా డైరెక్టర్ అబ్దుల్ రెహమాన్ ఐతుకైర్, లెగో ఎడ్యుకేషన్ వైస్ ప్రెసిడెంట్ టామ్ హాల్, ఆధార్ ఫౌండర్ సీటీఓ శ్రీకాంత్ నాదముని, ఖోస్లా వెంచర్స్ ఎండీ వినోద్ ఖోస్లా వంటి ప్రముఖులు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ప్రముఖ టెక్నాలజీ సంస్థ అడోబ్ సీఈఓ శంతను నారాయణ్‌తో భేటీ సందర్భంగా, ఏపీని నాలెడ్జ్ హబ్‌గా మార్చడమే తన లక్ష్యమని చంద్రబాబు వివరించారు. క్రియేటర్ ఎకానమీని పెద్ద ఎత్తున ప్రోత్సహించడానికి సహకారం అందించాలని కోరారు. ఇందుకు స్పందించిన శంతను నారాయణ్, విద్యార్థులు, నిపుణులకు నైపుణ్యాలు పెంచేందుకు ప్రత్యేకంగా క్రియేటర్ సాఫ్ట్‌వేర్‌ను అందిస్తామని హామీ ఇచ్చారు. ఏపీలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటు, పౌరసేవల డిజిటలైజేషన్ వంటి అంశాలపై కూడా ఇరువురి మధ్య ఫలప్రదమైన చర్చ జరిగింది. ప్రపంచ ఇంధన దిగ్గజం సౌదీ ఆరామ్‌కో ప్రతినిధులతో



ముఖ్యమంత్రి జరిపిన చర్చల్లో ఏపీలో సౌర విద్యుత్‌తో సహా క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులపై దృష్టి సారించారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనకు రాష్ట్రం అత్యంత అనువైన ప్రాంతమని, ఇక్కడ కార్యకలాపాలు విస్తరించాలని ఆరామ్‌కోను ఆహ్వానించారు. ఏఐ చిప్‌ల తయారీలో అగ్రగామిగా ఉన్న ఎన్విడియా సంస్థ వైస్ ప్రెసిడెంట్ కాలిస్టా రెడ్‌మెండ్‌తో సీఎం భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఐఐటీ తిరుపతి, ఐఐఎస్ఈఆర్ తిరుపతి భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తున్న 'ఏపీ ఫస్ట్' ప్రాజెక్టులో పాలుపంచుకోవాలని కోరారు. ఆటోడెస్క్ సీఈఓ మైక్ హేలీతో మాట్లాడుతూ.. ఏపీలో డిజైన్ ఇంజనీరింగ్ సొల్యూషన్స్ కోసం ఒక గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ) అభివృద్ధి చేయాలని సూచించారు.

### పాఠశాల స్థాయి నుంచే టెక్నాలజీ విద్య

పాఠశాల విద్యార్థులకు చిన్నతనం నుంచే టెక్నాలజీపై అవగాహన కల్పించేందుకు లెగో ఎడ్యుకేషన్ సంస్థ సహకారం అందించాలని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలోని పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ లెర్నింగ్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ టామ్ హాల్‌ను కోరారు. విశాఖపట్నంలో 'లెగోల్యాండ్ కల్చరల్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్' ఏర్పాటు చేయాలని కూడా ప్రతిపాదించారు. క్వాంటెలా ఇంక్ ఛైర్మన్ శ్రీధర్ గధితో సమావేశమై స్మార్ట్ గవర్నెన్స్, పౌరసేవల్లో ఏఐ సొల్యూషన్స్ వినియోగంపై చర్చించారు. సమావేశాల అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు భారత్ మండపంలో ఏర్పాటు చేసిన ఏఐ సమ్మిట్‌లోని వివిధ స్టాళ్లను సందర్శించారు. ఎన్విడియా, టాటా, ఇంటెల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు. వ్యవసాయం, వైద్యం, పరిశ్రమల్లో ఏఐ వినియోగం ద్వారా వస్తున్న ఫలితాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టాటా సంస్థ ఏపీలో అమలు చేస్తున్న 'సంజీవని' (డిజిటల్ హెల్త్ రికార్డులు), డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను ప్రదర్శించింది. రోబోటిక్స్, ఏఐ ఆధారిత సేవల గురించి సీఎం ఆసక్తిగా తెలుసుకున్నారు. ఈ పర్యటన ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ, నాలెడ్జ్ ఎకానమీలో అగ్రగామిగా నిలపాలన్న తన దార్శనికతను చంద్రబాబు మరోసారి స్పష్టం చేశారు.



## వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి20.( వార్త మిర్రర్):

సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన యాసారపు ఊషయ్య కుమారుడు యాసారపు జంగయ్య వివాహం రాములబండ గ్రామానికి చెందిన జ్యోష్ణ తో మునుగోడు మండలం కేంద్రంలో రేణుకా ఎల్లమ్మ గార్డెన్ లో జరిగింది.తన చిన్న నాటి మిత్రుడు ఒకే తరగతి గది విద్యార్థి జంగయ్య వివాహ వేడుకలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొండూరు మహేష్,కప్పల కిరణ్ కుమార్,,నాతి బంగారు రాజు,కొండూరు మహేష్, యాసారపు మహేష్ నాంపల్లి శంకర్,తదితరులు పాల్గొన్నారు.



## ఫాల్గుణ మాసం తదియ సందర్భంగా ప్రత్యేక కుంకుమ పూజలు.

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 20జగిత్యాల పట్టణశీ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో తేదీ: 20.02.2026, ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, శుక్రవారం, తదియ పర్వదినం పురస్కరించు కొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, అమ్మ వారి ప్రసాదం, తాంబూలం ప్రసాదం ఆలయ పూజారి ఆశీర్వచనములతో బహుకరించడం జరిగినది. తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు. అనంతరం శ్రీ జ్ఞానయజ్ఞం ట్రస్ట్ విజయవాడ, తిరు సాయి రచించిన నాలో.. మహాభారతం పుస్తకం ఉచితంగా పంపిణి చేసారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, వడ్లగట్ట స్వాతి, విజయ, నీరజ, రుచిత, చైతన్య, హర్షిణి, గంగవ్వ, అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అందుకున్న కిన్నెర మొగులయ్యకు సన్మానం

**- అరుదైన కళాకారుడికి అభినందనలు తెలిపి సన్మానం చేసిన వనస్థలిపురం ఇన్?స్పెక్టర్ మహేశ్**



ఎల్బీనగర్ 20 ఫిబ్రవరి తెలంగాణ సంస్కృతిలో అరుదైన కళగా పేరొందిన 12 మెట్ల కిన్నెర గానాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప కళాకారుడు పద్మశ్రీ దర్శనం మొగులయ్య అని వనస్థలిపురం పోలీస్? ఇన్?స్పెక్టర్? టి. మహేశ్? అన్నారు. అంతరించి పోతున్న కళను తన ప్రదర్శనల ద్వారా వెలుగులోకి తెచ్చిన మొగులయ్యకు ఇటీవల చెన్నైలోని 'గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ' గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం వనస్థలి పురం పీఎస్?కు మొగులయ్య వచ్చి ఇన్? స్పెక్టర్? మహేశ్?ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ మొగులయ్యను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. కళారంగంలో వారి కృషి రాష్ట్రానికి, దేశానికి గౌరవాన్ని తీసుకువచ్చిందని ఇన్?స్పెక్టర్ టి.మహేశ్ ప్రశంసించారు.



## ఉపాధ్యాయులకు ఈ సంవత్సరపు కాంప్లెక్స్ సమావేశం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 20జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపతిపూర్ నందు రాయికల్ మండల పరిధి లోని వివిధ పాఠశాలల పనిచేస్తున్న 50% ఉపాధ్యాయులకు ఈ సంవత్సరపు కాంప్లెక్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి శ్రీ శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ,ఈ కార్యక్రమం లో ఎజెండా ప్రకారం నేర్చుకున్న అంశాలను మీ మీ పాఠశాల లో అమలుపరిచి, విద్యాభివృద్ధి కృషి చేయాలని కోరినారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, రిసోర్స్ పర్సన్స్ వేల్పుల గంగా రాజం, ఎలిగేటి నరేష్ సీఆర్పీ రాజేష్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

# జగన్నాథ్‌పూర్ లో ఉచిత వైద్య శిబిరం విజయవంతం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 20

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జగన్నాథ్‌పూర్ గ్రామంలో శుక్రవారం రోజున ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం పెందుర్ కృపా సాగర్ వనితా దంపతుల చోరవతో గ్రామ సర్పంచ్ "పరాచ శంకర్ ఆధ్వర్యంలో లనిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరాన్ని హైదరాబాద్‌కు చెందిన ఆశ్రయం హ్యాండ్ అఫ్ హోప్ సంస్థ రూరల్ ఎడ్యుకేషన్ అండ్ డెవలప్మెంట్ హైదరాబాద్ సంస్థతో సమన్వయంతో నిర్వహించింది. మొబైల్ మెడికల్ వాన్ ద్వారా గ్రామ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు, దయాగ్నస్టిక్ సేవలు, అవసరమైన వారికి ఉచిత మందులు అందించబడ్డాయి. ఇశీధులో సుమారు 350 అనారోగ్య బాదితులు పాల్గొన్నాడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన జగన్నాథ్‌పూర్ కార్యదర్శి మౌనిక, ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, యువజన నాయకులు ఆత్రం సచిన్‌రాజ్, పెందూర్ కృపా సాగర్, భీంరావు, కుమార్, మాదవి అరుణ్‌కుమార్, ధర్మ, ఆత్రం నిఖిల్, ఆత్రమ్ తేజ్‌కుమార్, మెస్రం నూక, జైపాల్, తరుణ్, సంజీవ్, పెందూర్ సుధాకర్ పటేల్, ఆత్రం బీర్సవ్, పెందూర్ మారుతి, పెందూర్ రాజు, ఆత్రం గంగారాం, సిడాశీ భీమ్, పంద్రం వేణు, కారాబరి రమ్య, కొరెంగా అనోజా, గ్రామ ప్రజలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# భర్త ఎల్ఎల్ బి, భార్య బి.కం ..రాజన్న సన్నిధిలో భిక్షాటన..

**-చదువుల 'సిరి' ఉన్నా.. విధి రాతలో 'భిక్షాటన':**

**-వేములవాడ రాజన్న సన్నిధిలో కన్నీటి గాథ!**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 20

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పుణ్యక్షేత్రం వేములవాడ.. ఆపదలో ఉన్నవారిని ఆదుకునే ఆ రాజరాజేశ్వరుని సన్నిధిలో ఇప్పుడు ఒక దీన గాథ అందరినీ కంటతడి పెట్టిస్తోంది. కాన్వెంట్ చదువులు, ఉన్నత డిగ్రీలు ఉన్నా.. కాలం చేసిన గాయానికి ఆ దంపతులు నేడు యాచకులుగా మారారు. అనర్గళంగా ఇంగ్లీష్.. ఆశ్చర్యపోయిన అధికారులు! వేములవాడ ఆలయ పరిసరాల్లో భిక్షాటన చేస్తున్న వారికి పోలీసులు, అధికారులు కలిసి ఇటీవల కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆ గుంపులో ఉన్న ఒక జంటను పలకరించిన అధికారులకు నోట మాట రాలేదు. వారు మాట్లాడుతున్న అనర్గళమైన ఇంగ్లీష్, వారి ఆహార్యం చూసి అవాక్కయ్యారు. భర్త జలంధర్ రెడ్డి: లా (ఎల్ఎల్ బి ) పూర్తి చేసిన విద్యావంతుడు.భార్య శిరీష: బీకాం కంప్యూటర్స్ చదివిన పట్టభద్రురాలు. కరీంనగర్‌కు చెందిన ఈ దంపతులు ఇక్కడికి ఎందుకు వచ్చారో తెలిస్తే ఎవరికైనా గుండె తరుక్కుపోతుంది. భార్య ఆరోగ్యం క్షీణించడంతో, ఆమెకు తోడుగా ఉంటూ.. రాజన్నే దిక్కని నమ్మి ఇక్కడికి వచ్చారు. చిన్న చిన్న పనులు చేసుకుంటూ, ఆ దేవుడి ప్రసాదంతోనే కడుపు నింపుకుంటున్నారు. నేటి కాలంలో చిన్న కారణాలకే విడిపోతున్న జంటల మధ్య.. భార్య కోసం సర్వం వదులుకుని అండగా నిలిచిన ఆ భర్త ప్రేమ చూసి అధికారులు సైతం భావోద్వేగానికి లోనయ్యారు. ఆస్తులున్నా.. ఆదరణ కరువైన వృద్ధులు. కేవలం ఈ దంపతులే కాదు.. అక్కడ సుమారు 100 మందికి పైగా యాచకులు ఉన్నారు. వారిలో అత్యధికులు వృద్ధులే. వారి గాథలు వింటే సమాజం ఎటు వెళ్తుందో అర్థం కావట్లేదు:కన్నపిల్లల వేధింపులు: కొందరు కొడుకులు, కోడళ్లు పెడుతున్న హింస భరించలేక ఇక్కడికి చేరారు.భయం నీడలో: ఇంటికి వెళ్తే పిల్లలు కొట్టి చంపుతారేమో అన్న భయంతో రాజన్నను ఆశ్రయించారు.

దిక్కులేని స్థితి: "ఆస్తులు ఉన్నాయి, అంతస్తులు ఉన్నాయి.. కానీ మమ్మల్ని ప్రేమించే మనసున్న మనుషులు లేరు. అందుకే మా రాజన్నే మమ్మల్ని సాదుతున్నాడు" అంటూ ఆ వృద్ధులు బోరున విలపించడం అక్కడి వాతావరణాన్ని విషాదంలోకి నెట్టింది.

**అధికారుల భరోసా: "వేధించే వారిపై కఠిన చర్యలు**

ఈ సందర్భంగా అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ.. ఆలయ పరిసరాల్లో భిక్షాటన నిషేధమని, అయితే సమస్యల సుడిగుండంలో చిక్కుకున్న వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వృద్ధులను ఆదరించకుండా వీధుల్లోకి నెట్టే పిల్లలపై, వారిని వేధించే బంధువులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం. కౌన్సిలింగ్ ద్వారా వారిని తిరిగి తమ ఇళ్లకు పంపేలా ప్రయత్నిస్తాం" అని ఆయన పేర్కొన్నారు. ఉన్నత చదువులు చదివిన జలంధర్ రెడ్డి, శిరీషల కథ మన విద్యావ్యవస్థకు, సమాజానికి ఒక హెచ్చరిక. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యం మనిషిని ఎంతటి స్థితికైనా దిగజార్చగలవని, కానీ ఆ కష్టాల్లోనూ వీడని వారి బంధం ఒక గొప్ప పాఠమని ఈ ఘటన నిరూపిస్తోంది.

# క్యాబినెట్ సమావేశంలో ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**లేకపోతే 24న 'చలో సచివాలయం' కార్యక్రమం: సుద్దాల సురేష్ హెచ్చరిక**

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 20 : ఈ నెల 23న జరిగే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఆర్టీసీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేని పక్షంలో 24న 'చలో సచివాలయం' కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆర్టీసీ జేఏసీ కో-కన్వీనర్, ఆర్టీసీ బహుజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్ హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్రం సాధన కోసం పోరాడిన ఆర్టీసీ కార్మికులు నేడు చేతులు చాచి అడగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం అయిన భారత రాష్ట్ర సమితి హయాంలో ఆర్టీసీ కార్మికులపై కక్ష సాధింపులు జరిగాయని, ఐదేళ్లపాటు వారి సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. 2019లో జరిగిన సమ్మె సమయంలో 38 మంది కార్మికులు అమరులైనా ప్రభుత్వం స్పందించలేదని గుర్తుచేశారు.అప్పట్లో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికుల పోరాటానికి మద్దతు తెలిపి పలు హామీలు ఇచ్చారని, ఆ హామీలను నమ్మి కార్మికులు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారని తెలిపారు. అయితే ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచినా ఆరు గ్యారంటీల్లో కార్మికులకు ఒక్క హామీ కూడా అమలు కాలేదని ఆరోపించారు.కార్మికులపై పని భారం పెంచడం, కిలోమీటర్లు పెంచడం, 16 వేల మంది రిటైరైనప్పటికీ కొత్త నియామకాలు చేపట్టకపోవడం తీవ్ర అన్యాయం అని అన్నారు. ప్రైవేటీకరణ చేయబోమని చెప్పి ఇప్పుడు ఎలక్ట్రిక్ బస్సులు, హౌస్ సోర్సింగ్ కండక్టర్, డ్రైవర్ నియామకాల పేరుతో ప్రైవేటీకరణకు దారి తీస్తున్నారని ఆరోపించారు. బస్సు డిపోలను అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వంలో విలీనం చేస్తామని, ప్రభుత్వ ఉద్యోగులతో సమాన వేతనాలు ఇస్తామని ఇచ్చిన హామీలు అమలు కాలేదని, 2017 పే స్కేల్‌కు సంబంధించిన లేరియర్లు, 2021 పే స్కేల్ అమలు చేయలేదని, 2025 పే స్కేల్ కూడా సంవత్సరం ఆలస్యమైందని విమర్శించారు. రిటైర్ అయిన కార్మికులకు బకాయిలు చెల్లించకపోవడం దారుణమన్నారు. బ్రెడ్ విన్నర్ పథకం కింద నియమితులైన వారి పిల్లలకు కన్సాలిడేటెడ్ పే పేరిట తక్కువ వేతనాలు చెల్లించడం అన్యాయమని అన్నారు. కాబట్టి 23న జరిగే క్యాబినెట్ సమావేశంలో స్పష్టమైన నిర్ణయాలు తీసుకుని ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో 24న భారీ ఎత్తున 'చలో సచివాలయం' కార్యక్రమాన్ని నిర్వహిస్తామని సుద్దాల సురేష్ స్పష్టం చేశారు.



# డంపింగ్ యార్డును సందర్శించిన కమిషనర్,కొత్త పాలకవర్గం సభ్యులు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 20

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, పేరుకుపోయిన చెత్తను శాస్త్రీయంగా నిర్మూలించడమే లక్ష్యంగా చౌటుప్పల్ మున్సిపల్ యంత్రాంగం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా గోల్డెన్ ఫారెస్ట్ ప్రాంతంలోని డంపింగ్ యార్డు (ఎస్ డబ్ల్యూ ఎం - సాలిడ్ వేస్ట్ మానేజ్మెంట్ యార్డ్ ) ను మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్రామిరెడ్డి, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కొత్తగా ఎన్నికైన కౌన్సిల్ సభ్యులు కొసనం రాకేష్ రెడ్డి, పిల్లలమర్రి మధుసూదన్, నాయకులు ఉడుగు రమేష్ లు సందర్శించారు .

బయో మైనింగ్ ప్లాంట్ ను పరిశీలిస్తూ ,గత కొన్నేళ్లుగా పేరుకుపోయిన పాత వ్యర్థాలను (లేగసీ వేస్ట్ ) శాస్త్రీయంగా వేరు చేసి భూమిని పునరుద్ధరించే బయో మైనింగ్ ప్రక్రియను కమిషనర్ కి వివరించారు. ఈ ప్లాంట్ ద్వారా చెత్తను (3) మూడు రకాలుగా వేరు చేసి, పర్యావరణానికి హాని కలగకుండా ఎలా నిర్మూలిస్తారో కౌన్సిల్ సభ్యులకు ప్రత్యక్షంగా చూపించారు.రోజుకు సుమారుగా 150 టన్నుల వరకు శుద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు.తడి చెత్త ద్వారా సేంద్రియ ఎరువును తయారు చేసుకోవచ్చని,


క్షేత్రస్థాయిలో ఇబ్బంది అయినా సరే పట్టణంలోని ఇళ్ల నుంచి తడి చెత్తను మరియు పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలని కమిషనర్ అధికారులను, స్వచ్ఛ ఆటో డ్రైవర్లను ఆదేశించడం అయినది.. డీఆర్ సి సి ఆవశ్యకత:పొడి చెత్త సేకరణ మరియు రీసైక్లింగ్ కోసం టి డి ఆర్ సి సి ( టి ఆర్ వై రిసోర్స్ సెంటర్ ) నీ ఏర్పాటు చేసుకోవలసి ఉన్నదని, దాని ప్రాముఖ్యతను ఈ సందర్భంగా వారికి నొక్కి చెప్పారు. అందుకోసమై లింగోజిగూడెంలో నిర్మాణానికై ప్రతిపాదనలు పెట్టామని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచనలు మరియు అనుమతితో త్వరలో ప్రారంభిస్తామని వారు తెలియజేశారు .ప్లాస్టిక్, గాజు, ఇనుము వంటి పునర్వినియోగం అయ్యే వస్తువులను వేరు చేయడం ద్వారా మున్సిపాలిటీకి ఆదాయం రావడంతో పాటు పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ, "మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి కౌన్సిలర్ మరియు పౌరుడి భాగస్వామ్యం అవసరం అని వ్యర్థాల నిర్వహణలో ఆధునిక పద్ధతులను పాటిస్తూ చౌటుప్పల్‌ను ఆదర్శంగా నిలుపుతాం," అని పేర్కొన్నారు. వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ మాట్లాడుతూ,

పాలక వర్గం మరియు అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలందిస్తామని , పట్టణ అభివృద్ధికి మా వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఒకటో వార్డ్ కౌన్సిలర్ కొసనం రాకేష్ రెడ్డి మాట్లాడుతూ తడి చెత్త సేకరణ తో బయోగ్యాస్ ప్లాంటు, పనికిరాని ప్లాస్టిక్ కవర్లతో బయో పెట్రోల్ లను తయారు చేసే దిశలో ప్రయత్నం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, బయోమైనింగ్ సాగర్ మోటార్స్ వారి కార్మిక బృందం, పాల్గొన్నారు.

## భార్యల చేతుల్లో భర్తల హత్యలు:

## నేరం మాత్రమే కాదు... వ్యవస్థ వైఫల్యానికి సంకేతం

### డా. తనుగుల జితేందర్ రావు, సీనియర్ జర్నలిస్టు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 20 ....భార్యల చేతుల్లో భర్తల హత్యలు---ఈ పదబంధం నేడు కేవలం క్రైమ్ కాలమ్స్‌కే పరిమితం కావడం లేదు. ఇది కుటుంబ వ్యవస్థలో చోటుచేసుకుంటున్న లోతైన పగుళ్లకు ప్రతీకగా మారుతోంది. ప్రతి హత్య వెనుక ఒక్క వ్యక్తి ఆకస్మిక నిర్ణయం మాత్రమే కాదు; సంవత్సరాలుగా పేరుకుపోయిన నిర్లక్ష్యం, మౌనం, అవమానాలు, అణచివేతల చరిత్ర దాగి ఉంటుంది. సాంప్రదాయంగా మహిళను బాధితురాలిగా మాత్రమే చూసే సమాజం, ఆమె నిందితురాలిగా మారినప్పుడు ఆశ్చర్యపోతుంది. కానీ అసలు ప్రశ్న ---ఆమె ఆ దశకు ఎలా చేరుకుంది? అక్కడికి తీసుకెళ్లిన పరిస్థితులపై సమాజం ముందే స్పందించలేకపోయిందా?...హింసకు దారి తీసే మౌనం ..చాలా కుటుంబాల్లో దాంపత్య హింసను ఇప్పటికీ “ఇంటి విషయం”గానే తీసుకుంటున్నారు. భర్త చేతిలో వేధింపులు ఎదురైతే “ఓర్చుకో”, “పిల్లల కోసం భరించు” అనే సలహాలే ఎక్కువగా వినిపిస్తాయి. ఆ మౌనం, ఆ నిర్లక్ష్యమే చివరకు పేలుడు లాంటి పరిణామాలకు దారితీస్తోంది.ఇక్కడ స్పష్టంగా చెప్పాల్సిందే--- హింసకు ప్రతిగా హత్య సమాధానం కాదు.కానీ హత్య జరిగిన తర్వాత మాత్రమే కారణాలపై చర్చ మొదలుపెట్టే సమాజం కూడా నిర్దోషి కాదు. సమస్య మొదలైనప్పుడు స్పందించకపోవడం, బాధితుల అరుపులను వినకపోవడం, మానసిక వేధింపులను లెక్కచేయకపోవడం,చట్టం ముందు అందరూ సమానమే భావోద్వేగాలు, బాధలు ఎంత తీవ్రమైనా హత్యకు న్యాయసమ్మత కారణాలు ఉండవు. భార్య చేసినా, భర్త చేసినా---చట్టం దృష్టిలో అది ఘోర నేరమే. జీవిత ఖైదు, కుటుంబ విచ్ఛిన్నం, పిల్లల భవిష్యత్తు చీకటిలోకి నెట్టబడటం---ఇవి తప్పించుకోలేని పరిణామాలు.అందుకే చట్టాన్ని చేతిలోకి తీసుకోవడం ఎవరికి అయినా ప్రమాదకరం. న్యాయం కోసం న్యాయ మార్గాలే శాశ్వత పరిష్కారం.....లింగ యుద్ధంగా చూడకూడదుఇటువంటి ఘటనలను మహిళలు--పురుషుల మధ్య యుద్ధంగా మలచడం మరో ప్రమాదకర ధోరణి. ఇది లింగ సమస్య కాదు---మానవ సంబంధాల వైఫల్యం. అధికారం, అణచివేత, అసహనం, సంభాషణ లోపం---ఇవే అసలు శత్రువులు.కుటుంబం అనేది పరస్పర గౌరవం, నమ్మకం, సంభాషణలపై నిలబడాలి. అవి కూలిపోయినప్పుడు విషాదాలు తప్పవు.ఇక ఏమి చేయాలి?ఇప్పుడు ప్రధాన ప్రశ్న---ఇలాంటివి మళ్లీ జరగకుండా ఎలా? దాంపత్య హింసను తేలికగా తీసుకునే ధోరణి మారాలి.కౌన్సిలింగ్, చట్టపరమైన సహాయం సులభంగా అందుబాటులో ఉండాలి.కుటుంబ పెద్దలు “సర్దుకుపో” అనే మాటతో బాధ్యత నుంచి తప్పించుకోకూడదు.మానసిక ఆరోగ్యాన్ని లజ్జగా కాక అవసరంగా చూడాలి.మహిళలకే కాదు, పురుషులకు కూడా మానసిక సహాయం అందించే వ్యవస్థలు బలోపేతం కావాలి....భార్యల చేతుల్లో భర్తల హత్యలు ఒక హెచ్చరిక. ఇది ఒక్క నేర వార్త కాదు---సమాజానికి పెట్టిన ప్రశ్న.మనం మౌనంగా ఉంటే, రేపు మరొక ఇంట్లో అదే శీర్షిక మళ్లీ కనిపిస్తుంది.హింసకు పరిష్కారం హింస కాదు.సమస్యలకు మార్గం---సమయానికి మాట, చట్టం, మానవీయత.



## రాపర్తి వారి వివాహ మహోత్సవంలో పాల్గొని విజయవర్ధన్- వెన్నెలను ఆశీర్వదించిన

### - నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు గడల నాగరాజు, గడ్డం సత్యనారాయణ వారి మిత్ర బృందం

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి

హైదరాబాద్ ఆసిఫ్ నగర్ సిటీ ఫంక్షన్ హాల్లో ప్రముఖ వ్యాపారవేత్త, వనస్థలిపురం నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రాపర్తి అరుణ- రవీందర్ నాయి కుమారుడు విజయవర్ధన్- వెన్నెల వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు గడల నాగరాజు, గడ్డం సత్యనారాయణ, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు కామోజీ నరసింహ, పెద్దలు, గడల రాజు, ఎస్ శ్రీను ,కే రవి, కే శ్రీను, ఎన్ మధు, ఎన్ జీవన్, కే శీను, లక్ష్మణ్, మల్లేష్, దొంత ఆనందం, రాసమల్ల బాలకృష్ణ, ఉప్పల బాలరాజు ,జంపాల రాజేశం, అందపాటి రమేష్ కుమార్, బాలరాజు, గద్వాల గుండాల మధు తదితరులు వివాహ మహోత్సవంలో పాల్గొన్నారు

## బత్తుల వాణి విప్లవ గౌడ్ పదవి ప్రమాణ స్వీకారం..



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 20

చౌటుప్పల్ మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ గౌడ్ పదవి ప్రమాణ స్వీకారం మున్సిపాలిటీ కార్యాలయంలో చేయడం జరిగింది. ఈ సందర్భంగా 13 వ వార్డు కాలనీకి సంబంధించిన సభ్యులు సన్మానం చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెవగోని వెంకటేష్ గౌడ్,తూర్పునూరి రవి గౌడ్, కడం వెంకటేష్,నల్ల బాలు యాదవ్, పాలకూర మహేష్ గౌడ్, బత్తుల భగత్ గౌడ్,చెవగోని మహేష్ గౌడ్,తూర్పునూరి సాయి గౌడ్, బొంగు రాజు గౌడ్, వివిధ పార్టీల నాయకులు అందరూ పాల్గొనడం జరిగింది..



## రామారావు పల్లె లో పాఠశాలలను శుభ్రం చేసిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు,,

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 20

రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాల జగిత్యాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరంలో భాగంగా యోగ, శారీరక వ్యాయామం చేయడం జరిగింది.. మొదటి సెషన్ లో భాగంగా శుక్రవారం రోజు జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామారావు పల్లె గ్రామంలో గ్రామ పంచాయతీ పరిసరాలు, ప్రైమరీ స్కూల్ ప్రాథమిక పాఠశాల పరిసరాలను శుభ్రం చేయడం చేయడం, అలాగే గ్రామస్తులకు శ్రమదానం గురించి, పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం ఓరియంటేషన్లో భాగంగా ప్రత్యేక అతిథిగా జాతీయ సేవా పథకం జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ రాపోలు గోపికృష్ణ హాజరై విద్యార్థులకు, అలాగే వాలంటీర్లకు ఎన్ఎస్ఎస్ లో ఎలాంటి కార్యకలాపాలను నిర్వహించాలి, వాటి యొక్క లక్ష్యాలను ఉద్దేశాలను వివరించి ఉత్తమ విలువలను ఏ విధంగా అలవర్చుకోవాలి అనే అంశాలను వివరించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన తాటి పెల్లి గంగాధర్, ఎన్ ఎస్ ఎస్ సీనియర్ వాలంటీర్ ప్రవీణ్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోటి రాజేందర్, ఉపసర్పంచ్ పోతరాజు జమున, కార్యదర్శి ఎర్ర వనిత, ఎన్ఎస్ఎస్ పి ఓ లు ఎండి అఫ్సర్, సాయిచంద్, ఫిజికల్ డైరెక్టర్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# రాష్ట్ర క్రీడా రంగంలో బోమ్మరాశి పల్లి బాలుడి విజయ ధ్వజం

### - అభినందించిన బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి



కల్వకుర్తి ఫిబ్రవరి 20 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండల0 బోమ్మరాశి పల్లి గ్రామానికి చెందిన తులసీదర్ హైదరాబాద్ నగరంలోని గవర్నమెంట్ కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ దుమ్ముగూడెంలో ఈ నెల 17న సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో నాగర్‌కర్నూల్ జిల్లా, ఉర్కొండ మండలం, బొమ్మరాశిపల్లి గ్రామానికి చెందిన తులసీధర్ అండర్-14 ఫ్రాగ్ జంప్ విభాగంలో పాల్గొని ప్రథమ స్థానం సాధించి గ్రామానికి, జిల్లాకు గౌరవం తీసుకొచ్చాడు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు ముచర్ల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ... శారీరక పరిమితులను అధిగమిస్తూ విద్యార్థులు ధైర్యంగా పోటీల్లో పాల్గొని విజయాలు సాధించడం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని, ఇటువంటి రాష్ట్రస్థాయి పోటీలు వారికి మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని తెలిపారు.విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విజేతలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిరుపతి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లిని వాయిదా వేసింది స్మృతి మంధాన కాదంట.. ఎవరో తెలుసా?




టీం ఇండియా స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన వివాహం తన తండ్రి అనారోగ్యం కారణంగా వాయిదా పడిన సంగతి తెలిసిందే. వివాహం రద్దు అయిన తర్వాత, కాబోయే భర్త పలాష్ ముచ్చల్ తల్లి ఒక కీలక విషయాన్ని వెల్లడించింది. స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన, సంగీతకారుడు పలాష్ ముచ్చల్ వివాహం వాయిదా పడినప్పటి నుంచి కొత్త విషయాలు వెల్లడవుతున్నాయి. సోషల్ మీడియాలో కూడా అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మొదట్లో, స్మృతి మంధాన తండ్రి ఆరోగ్యం పెళ్లి రోజున క్షీణించిందని, ఆయనకు గుండెపోటు వచ్చిందని, ఆ తర్వాత ఆయన ఆసుపత్రిలో చేరారని వార్తలు వచ్చాయి. ఆ తర్వాత, తన తండ్రి ఆరోగ్యం కారణంగా స్మృతి మంధాన వివాహాన్ని వాయిదా వేయాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడైంది. ఇప్పుడు, ఈ కథలో కొత్త మలుపు వచ్చింది. సంగీతకారుడు పలాష్ ముచ్చల్ తల్లి వివాహాన్ని వాయిదా వేసింది స్మృతి కాదని, తన కొడుకు అని వెల్లడించి షాకిచ్చింది. దీని వెనుక ఉన్న ప్రధాన కారణాన్ని ఆమె వివరించింది. పలాష్ తల్లి కూడా పలాష్ స్మృతి కంటే క్రికెటర్ తండ్రికి దగ్గరగా ఉండేవాడని పేర్కొంది.పెళ్లి వాయిదా వేసింది పలాష్, స్మృతి కాదు..ఒక ఇంటర్వ్యూలో, పలాష్ తల్లి అమిత ముచ్చల్, తన కొడుకు, స్మృతి తండ్రి చాలా సన్నిహితంగా ఉండేవారని వివరించింది. అందువల్ల, స్మృతి తండ్రిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకెళ్లిన వెంటనే, పలాష్ వివాహ ఆచారాలు, ఇతర ఆచారాలను ఆపాలని నిర్ణయించుకున్నాడని తెలిపింది.ఇవి కూడా చదవండిపలాష్ తల్లి మాట్లాడుతూ, “పలాష్ మామ (స్మృతి తండ్రి) తో చాలా అనుబంధం కలిగి ఉన్నాడు. స్మృతి కంటే చాలా క్లోజ్ గా ఉండేవాడు. అతని ఆరోగ్యం క్షీణించినప్పుడు, మామ కోలుకునే వరకు పెళ్లిని వాయిదా వేయాలని పలాష్ స్మృతి కంటే ముందే నిర్ణయించుకున్నాడు” అంటూ తెలిపింది.పలాష్ సోదరి ఏమి చెప్పిందంటే? స్మృతి మంధానతో తన సోదరుడి వివాహం వాయిదా పడిన తర్వాత, ప్రముఖ గాయని పాలక్ ముచ్చల్ తన మౌనాన్ని వీడి ఇన్‌స్టాగ్రామ్‌లో పూర్తి నిజాన్ని పంచుకుంది. స్మృతి తండ్రి అనారోగ్యం కారణంగా, స్మృతి, పలాష్ వివాహం వాయిదా పడినట్లు చెప్పుకొచ్చింది. ఈ సున్నితమైన సమయంలో ప్రతి ఒక్కరూ కుటుంబాల గోప్యతను గౌరవించాలని మేము అభ్యర్థిస్తున్నాం అంటూ రాసుకొచ్చింది.¬ ఎళ్లిని వాయిదా వేసింది స్మృతి మంధాన కాదంట.. ఎవరో తెలుసా? స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన, సంగీతకారుడు పలాష్ ముచ్చల్ వివాహం వాయిదా పడినప్పటి నుంచి కొత్త విషయాలు వెల్లడవుతున్నాయి. సోషల్ మీడియాలో కూడా అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మొదట్లో, స్మృతి మంధాన తండ్రి ఆరోగ్యం పెళ్లి రోజున క్షీణించిందని, ఆయనకు గుండెపోటు వచ్చిందని, ఆ తర్వాత ఆయన ఆసుపత్రిలో చేరారని వార్తలు వచ్చాయి. ఆ తర్వాత, తన తండ్రి ఆరోగ్యం కారణంగా స్మృతి మంధాన వివాహాన్ని వాయిదా వేయాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడైంది.ఇప్పుడు, ఈ కథలో కొత్త మలుపు వచ్చింది. సంగీతకారుడు పలాష్ ముచ్చల్ తల్లి వివాహాన్ని వాయిదా వేసింది స్మృతి కాదని, తన కొడుకు అని వెల్లడించి షాకిచ్చింది. దీని వెనుక ఉన్న ప్రధాన కారణాన్ని ఆమె వివరించింది. పలాష్ తల్లి కూడా పలాష్ స్మృతి కంటే క్రికెటర్ తండ్రికి దగ్గరగా ఉండేవాడని పేర్కొంది.పెళ్లి వాయిదా వేసింది పలాష్, స్మృతి కాదు..ఒక ఇంటర్వ్యూలో, పలాష్ తల్లి అమిత ముచ్చల్, తన కొడుకు, స్మృతి తండ్రి చాలా సన్నిహితంగా ఉండేవారని వివరించింది. అందువల్ల, స్మృతి తండ్రిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకెళ్లిన వెంటనే, పలాష్ వివాహ ఆచారాలు, ఇతర ఆచారాలను ఆపాలని నిర్ణయించుకున్నాడని తెలిపింది.ఏకంగా 89 మంది ప్లేయర్లకు ఇచ్చిపడేసిన వైభవ్ సూర్యవంశీ.. అదేంటంటే.?పలాష్ తల్లి మాట్లాడుతూ, “పలాష్ మామ (స్మృతి తండ్రి) తో చాలా అనుబంధం కలిగి ఉన్నాడు. స్మృతి కంటే చాలా క్లోజ్ గా ఉండేవాడు. అతని ఆరోగ్యం క్షీణించినప్పుడు, మామ కోలుకునే వరకు పెళ్లిని వాయిదా వేయాలని పలాష్ స్మృతి కంటే ముందే నిర్ణయించుకున్నాడు” అంటూ తెలిపింది.పలాష్ సోదరి ఏమి చెప్పిందంటే?స్మృతి మంధానతో తన సోదరుడి వివాహం వాయిదా పడిన తర్వాత, ప్రముఖ గాయని పాలక్ ముచ్చల్ తన మౌనాన్ని వీడి ఇన్‌స్టాగ్రామ్‌లో పూర్తి నిజాన్ని పంచుకుంది. స్మృతి తండ్రి అనారోగ్యం కారణంగా, స్మృతి, పలాష్ వివాహం వాయిదా పడినట్లు చెప్పుకొచ్చింది.

# ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మామూలుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే




భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నవంబర్ 30న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ రాంచీలోని అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత భారతదేశంలో వన్డే మ్యాచ్ ఆడనున్నారు. ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మామూలుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే మహేంద్ర సింగ్ ధోని స్వస్థలం రాంచీలో మరోసారి క్రికెట్ ఉత్సాహం కనిపించనుంది. దాదాపు మూడు సంవత్సరాల తర్వాత, నవంబర్ 30 న %జీూజాూ% అంతర్జాతీయ స్టేడియంలో భారత్ %-% దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్ జరగనుంది. ఉత్సాహం ఎంతగా ఉందంటే, చలికాలపు రాత్రి కూడా, వేలాది మంది క్రికెట్ అభిమానులు అర్ధరాత్రి నుంచే స్టేడియం వెలుపల వరుసలో క్యూ కట్టారు. జాకెట్లు , మఫ్లర్లు, టోపీలు, దుప్పట్లు ధరించి ఉదయం 9 గంటలకు కౌంటర్లు తెరిచిన వెంటనే తమ అభిమాన భారత స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆటను ప్రత్యక్ష ప్రసారంలో చూసే అవకాశం లభిస్తుందని ఆశించి టిక్కెట్లు కొనుగోలు చేశారు.రాత్రి 12 గంటల నుంచే టిక్కెట్ల కోసం క్యూ.. స్టేడియంలో జరిగే ఈ అంతర్జాతీయ మ్యాచ్ కోసం, %జీూజాూ% స్టేడియం వెలుపల ఉన్న 6 టికెట్ కౌంటర్ల నుంచి ఈరోజు, అంటే నవంబర్ 25న ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ఆఫ్‌లైన్ టిక్కెట్లను విక్రయించారు. అయితే, క్రికెట్ పట్ల ఉన్న క్రేజ్ ఎంతగా ఉందంటే, అభిమానులు అర్ధరాత్రి 12:00 గంటల నుంచే స్టేడియం వెలుపల ఉన్న టికెట్ కౌంటర్ లైన్‌ను ముందు క్యూ నిలిచారు. ఈ మ్యాచ్ టిక్కెట్ ధరలు రూ .1200 నుంచి రూ .12,000 వరకు ఉన్నాయి. వివిధ విభాగాల దిగువ, ఎగువ శ్రేణికి వేర్వేరు ధరలు నిర్ణయించారు. ఇంకా, ఆతిథ్యాన్ని బట్టి టికెట్ ధరలు మారుతూ ఉంటాయి. ఆఫ్‌లైన్ టికెటింగ్ కోసం ఆరు కౌంటర్లు ఏర్పాటు చేశారు. రెండు కౌంటర్లలో, ఆన్‌లైన్‌లో టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి రసీదులు చూపించిన తర్వాత ఆఫ్‌లైన్ టిక్కెట్లు జారీ చేయనున్నారు. ఒక కౌంటర్ మహిళలకు రిజర్వు చేశారు. ప్రతి వ్యక్తికి గరిష్టంగా రెండు టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయి. ఆధార్ కార్డును తప్పనిసరిగా సమర్పించాలి. ఇంకా, టిక్‌టాక్ బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించడానికి, అభిమానులు టికెట్ కౌంటర్లలో టిక్కెట్లను క్రమబద్ధంగా అందుకునేలా చూసు కోవడానికి పెద్ద సంఖ్యలో భద్రతా దళాలను మోహరించారు. ఇవి కూడా చదవండిఏకంగా 89 మంది ప్లేయర్లకు ఇచ్చిపడేసిన వైభవ్ సూర్యవంశీ.. అదేంటంటే.? మొదటి బ్యాచ్‌లో ఐదుగురు ఆటగాళ్ళు రాంచీకి.. ఈరోజు ఐదుగురు భారత ఆటగాళ్ళు రాంచీకి చేరుకుంటారు. ఇందులో రుతురాజ్ గైక్వాడ్, హర్షిత్ రాణా, తిలక్ వర్మ, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్ ఉన్నారు. భారత జట్టులోని మిగిలిన సభ్యులు, దక్షిణాఫ్రికా జట్టు నవంబర్ 27న గౌహతి నుంచి రాంచీకి చేరుకుంటారు. ఆటగాళ్ళు రాంచీలోని బిర్సా ముండా విమానాశ్రయం నుంచి బయలుదేరి నేరుగా రాడిసన్ బ్లూ హోటల్‌కు వెళతారు. అక్కడ వారు నవంబర్ 28, 29 తేదీలలో %జీూజాూ% అంతర్జాతీయ స్టేడియంలో బస చేసి ప్రాక్టీస్ చేస్తారు.భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నవంబర్ 30న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ రాంచీలోని అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత భారతదేశంలో వన్డే మ్యాచ్ ఆడనున్నారు. ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మామూలుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే మహేంద్ర సింగ్ ధోని స్వస్థలం రాంచీలో మరోసారి క్రికెట్ ఉత్సాహం కనిపించనుంది. దాదాపు మూడు సంవత్సరాల తర్వాత, నవంబర్ 30 న %జీూజాూ% అంతర్జాతీయ స్టేడియంలో భారత్ %-% దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్ జరగనుంది. ఉత్సాహం ఎంతగా ఉందంటే, చలికాలపు రాత్రి కూడా, వేలాది మంది క్రికెట్ అభిమానులు అర్ధరాత్రి నుంచే స్టేడియం వెలుపల వరుసలో క్యూ కట్టారు. జాకెట్లు , మఫ్లర్లు, టోపీలు, దుప్పట్లు ధరించి ఉదయం 9 గంటలకు కౌంటర్లు తెరిచిన వెంటనే తమ అభిమాన భారత స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆటను ప్రత్యక్ష ప్రసారంలో చూసే అవకాశం లభిస్తుందని ఆశించి టిక్కెట్లు కొనుగోలు చేశారు.రాత్రి 12 గంటల నుంచే టిక్కెట్ల కోసం క్యూ.. స్టేడియంలో జరిగే ఈ అంతర్జాతీయ మ్యాచ్ కోసం, స్టేడియం వెలుపల ఉన్న 6 టికెట్ కౌంటర్ల నుంచి ఈరోజు, అంటే నవంబర్ 25న ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ఆఫ్‌లైన్ టిక్కెట్లను విక్రయించారు. అయితే, క్రికెట్ పట్ల ఉన్న క్రేజ్ ఎంతగా ఉందంటే, అభిమానులు అర్ధరాత్రి 12:00 గంటల నుంచే స్టేడియం వెలుపల ఉన్న టికెట్ కౌంటర్ లైన్‌ను ముందు క్యూ నిలిచారు. ఈ మ్యాచ్ టిక్కెట్ ధరలు రూ .1200 నుంచి రూ .12,000 వరకు ఉన్నాయి. వివిధ విభాగాల దిగువ, ఎగువ శ్రేణికి వేర్వేరు ధరలు నిర్ణయించారు. ఇంకా, ఆతిథ్యాన్ని బట్టి టికెట్ ధరలు మారుతూ ఉంటాయి. ఆఫ్‌లైన్ టికెటింగ్ కోసం ఆరు కౌంటర్లు ఏర్పాటు చేశారు. రెండు కౌంటర్లలో, ఆన్‌లైన్‌లో టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి రసీదులు చూపించిన తర్వాత ఆఫ్‌లైన్ టిక్కెట్లు జారీ చేయనున్నారు. ఒక కౌంటర్ మహిళలకు రిజర్వు చేశారు. ప్రతి వ్యక్తికి గరిష్టంగా రెండు టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయి. ఆధార్ కార్డును తప్పనిసరిగా సమర్పించాలి. ఇంకా, టిక్‌టాక్ బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించడానికి, అభిమానులు టికెట్ కౌంటర్లలో టిక్కెట్లను క్రమబద్ధంగా అందుకునేలా చూసుకోవడానికి పెద్ద సంఖ్యలో భద్రతా దళాలను మోహరించారు. ఇవి కూడా చదవండిఏకంగా 89 మంది ప్లేయర్లకు ఇచ్చిపడేసిన వైభవ్ సూర్యవంశీ.. అదేంటంటే.? మొదటి బ్యాచ్‌లో ఐదుగురు ఆటగాళ్ళు రాంచీకి.. ఈరోజు ఐదుగురు భారత ఆటగాళ్ళు రాంచీకి చేరుకుంటారు. ఇందులో రుతురాజ్ గైక్వాడ్, హర్షిత్ రాణా, తిలక్ వర్మ, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్ ఉన్నారు. భారత జట్టులోని మిగిలిన సభ్యులు, దక్షిణాఫ్రికా జట్టు నవంబర్ 27న గౌహతి నుంచి రాంచీకి చేరుకుంటారు. ఆటగాళ్ళు రాంచీలోని బిర్సా ముండా విమానాశ్రయం నుంచి బయలుదేరి నేరుగా రాడిసన్ బ్లూ హోటల్‌కు వెళతారు. అక్కడ వారు నవంబర్ 28, 29 తేదీలలో